

## అంతర్జాతీయ స్థాయిలో
## తెలంగాణ రాష్ట్రానికి దక్కిన అరుదైన గౌరవం





# ప్రపంచ విత్తన భాండాగారంగా తెలంగాణ రాష్ట్రం

**ఆసియా ఖండంలోనే తొలిసారిగా ISTA ప్రెసిడెంట్‌గా బాద్యతలు స్వీకరించిన**

**తెలంగాణ విత్తన సంస్థల మేనేజింగ్ డైరెక్టర్**

## డా. కె. కేశవులు

## అందరికీ ఆహారం

ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార సంస్థ (FAO) ముఖ్య ఉద్యేశ్యం అయిన 'అందరికీ ఆహారం' అనే నినాదం కార్యరూపం దాల్చి, ఆహార ఉత్పత్తులు ఘననీయంగా పెరిగి ఆహార భద్రత కల్పించాలంటే వ్యవసాయ రంగంలో ఉత్పత్తుల పరిమాణాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైన ఉన్నది.

**"తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ విత్తన భాండాగారంగా గుర్తించిన ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార సంస్థ (FAO)"**

## 'నాణ్యమైన విత్తనం - అధిక దిగుబడులకు మూలం'



వ్యవసాయంలో దిగుబడులను పెంచడంలో నాణ్యమైన విత్తనం అనేది ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది. కేవలం ఒక నాణ్యమైన విత్తనమే 10 నుంచి 20% దిగుబడులను పెంచే అవకాశం ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అలాంటి విత్తనం యొక్క పరీక్ష ప్రమాణాలు & పద్దతులను నిర్ధారించడంలో అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ (ISTA) ప్రముఖ పాత్రను పోషిస్తుంది

## అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ (ISTA), స్విట్జర్లాండ్

అంతర్జాతీయంగా ఒకే రకమైన విత్తన పరీక్ష ప్రమాణాలను రూపొందించడం కోసం 1924లో జ్యూరిచ్ (స్విట్జర్లాండ్) లో ఇష్టా ఆవిర్భవించింది, ఈ సంస్థ వివిధ దేశాల ప్రభుత్వాలకు అనుసంధాన కర్తగా ఉండి, విత్తన శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిశోధనలు జరిపి వివిధ పంటలలో అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాలను & పద్దతులను రూపొందించి విత్తన వాణిజ్యాన్ని పెంపొందించడంలో ఒక కీలక అంతర్జాతీయ స్థాయి విత్తన సంస్థగా ISTA పేరొందింది.

## ISTA వలన కలిగే ప్రయోజనాలు:

- వ్యవసాయ వృత్తిని రైతులకు లాభ సాటిగా ఉండేవిధంగా ప్రభుత్వ విధానాలను, చట్టాలను రూపొందించి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు తోడ్పడుతుంది.
- విత్తనాలలో నాణ్యత పరంగా ప్రపంచవ్యాప్తంగా ఏకీకృతను సాధించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విత్తన పరీక్ష చేసి, మంచి నాణ్యమైన విత్తనాలను రైతులకు సరఫరా చేసి అధిక దిగుబడులను సాదించేందుకు తోడ్పడుతుంది.
- విత్తన పరీక్ష విధానాలను, విత్తన పరీక్షా కేంద్రాలను మెరుగుపరుచుకుని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవచ్చు.
- విత్తన కేంద్రాలకు అంతర్జాతీయమైన గుర్తింపు లభించటంతో, మన విత్తనాలకు కూడా విదేశాలలో మంచి డిమాండ్ పెరిగే ఆస్కారం ఉంటుంది.
- ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి చేసే విత్తనాలకు అంతర్జాతీయంగా ఎగుమతి విలువ పెరుగుతుంది. తద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని పొంది, విత్తన వాణిజ్యాన్ని పెంపొందించుకొని, విత్తన పరిశ్రమ అభివృద్ధికి దోహద పడుతుంది.
- విత్తనోత్పత్తి దారులకు మరియు విత్తన రైతులకు నమూనాల సేకరణ మరియు పరీక్ష పద్ధతులపై అంతర్జాతీయ నైపుణ్య శిక్షణను ఇవ్వడానికి ఉపయోగపడుతుంది.



## తెలంగాణ రాష్ట్రం విత్తన భాండాగారం:

- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విత్తన భాండాగారంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆలోచనలు, ఆశయాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం విత్తనాన్ని ఒక ప్రముఖ అంశంగా భావించి ఎన్నో విత్తనరంగ అభివృద్ధి కార్యాక్రమాలను చేపట్టింది.
- ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విత్తన తయారీకి, విత్తన నిలువకు మరియు ప్రాసెసింగ్‌కు కావలిసిన అనువైన వాతావరణ పరిస్థితులు, పుష్కలమైన వనరులు & సాంకేతిక అనుభవం కలిగిన రైతులు ఉన్నారు. అందువల్ల దాదాపు 400 లకు పైగా విత్తన కంపెనీలు తమ కార్పొరేట్ ఆఫీస్‌లను, గోదాములను, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లను హైదరాబాద్ చుట్టుపక్కల నెలకొల్పి కార్యాకలాపాలను కొనసాగిస్తున్నాయి.
- ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం దేశ రైతాంగానికి అవసరమయ్యే 60% విత్తనాలను సరఫరా చేయడమే కాకుండా, విదేశాలకు కూడా విత్తనాలను ఎగుమతి చేస్తూ **'ప్రపంచ విత్తన భాండాగారంగా'** గుర్తింపు పొందింది.

## ISTA తో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అనుబంధం:

- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ISTA & తెలంగాణ ప్రభుత్వం అనుబంధంగా పలు విత్తన రంగ అభివృద్ధి కార్యాక్రమాలను చేపట్టింది, ముఖ్యంగా 2016లో అంతర్జాతీయ విత్తన ప్రముఖులతో విత్తన నమూనాల సేకరణ & విత్తన పరీక్ష పై విత్తనోత్పత్తి దారులకు, విత్తన అనుబంధ ఆఫీసర్లకు ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.
- అదేవిధంగా, ISTA వారు నియమించిన ఎన్నో సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపులలో తెలంగాణ నుంచి డా.కేశవులు సభ్యునిగా ఉండి, విత్తన పరిశోధనలు, పరీక్ష పద్ధతులు & ప్రమాణాల రూపకల్పనలో పాల్గోని,

తరువాత, ISTA కార్యనిర్వాహక కమిటీలో భారత ప్రభుత్వం తరపున సభ్యునిగా కూడా సేవలు అందించటం జరిగింది.

- ఆ తరువాత అంతర్జాతీయ విత్తన భాండాగారం దిశగా అడుగులు వేస్తున్న తెలంగాణలో విత్తన రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ఆసియా ఖండంలోనే మొట్టమొదటిసారిగా జూన్, 2019 హైదారాబాద్‌లో 32వ అంతర్జాతీయ విత్తన సదస్సు నిర్వహణకు ISTA నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 75 దేశాల ప్రతినిధులు, విత్తన రైతులతో ఈ అంతర్జాతీయ ISTA విత్తన సదస్సును విజయవంతంగా నిర్వహించడం జరిగింది.





తెలంగాణ అంతర్జాతీయ విత్తన పరీక్ష కేంద్రం

- అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, విత్తన ఎగుమతికి సంబందించిన అన్నీ పరీక్షలు చేసి, విత్తనోత్పత్తి దారులకు సేవలు అందించడానికి వీలుగా, హైదరాబాద్, రాజేంద్రనగర్ లో అంతర్జాతీయ హంగులతో 'తెలంగాణ అంతర్జాతీయ విత్తన పరీక్ష కేంద్రం' (Telangana International Seed Testing Authority - TISTA) పేరుతో విత్తన పరీక్ష ప్రయోగశాలను నిర్మించడం జరిగింది.

## ఈజిప్ట్‌లో ISTA అంతర్జాతీయ విత్తన సదస్సు:

అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ (ISTA) 33 వ అంతర్జాతీయ విత్తన సదస్సు, విత్తన పరీక్షలో అధునాతనలు & ఆవిష్కరణలు అనే అంశంపై, మే 5 నుంచి 12 వరకు 2022 లో ఈజిప్ట్, కైరోలో జరిగింది.

## తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రికి ప్రత్యేక ఆహ్వానం:

ఈజిప్ట్, కైరోలో జరిగిన 33 వ అంతర్జాతీయ విత్తన సదస్సుకు రావాల్సిందిగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని ISTA ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈజిప్ట్ దేశ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ గారి సూచన మేరకు ISTA ప్రసిడెంట్‌గా డా.కె.కేశవులు ఎన్నికైన ప్రత్యేక సమావేశంలో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గోన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ విత్తన సదస్సులో పాల్గొని, విత్తన భాండాగారంగా గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న విత్తన రంగ అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణ విత్తన పరిశ్రమ సామర్థ్యం, తెలంగాణలో నాణ్యమైన విత్తనోత్పత్తికి ఉన్న అవకాశాలు, మౌలిక సదుపాయాల గురించి సదస్సులో మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగించడం జరిగింది.




కైరోలో జరిగిన 33 వ అంతర్జాతీయ విత్తన సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

## ఆసియా ఖండంలోనే తొలిసారిగా ISTA ప్రసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డా. కె. కేశవులు

ఈ సదస్సు సందర్భంగా మే 11 న భారత విత్తన పరిశ్రమ చరిత్రలో ఒక కీలక ఘట్టం చోటుచేసుకున్నది, 2019 నుండి 2022 వరకు ISTA వైస్ ప్రసిడెంట్‌గా సేవలు అందించిన తెలంగాణ ప్రాంత విత్తన శాస్త్రవేత్త, అంతర్జాతీయ విత్తన నిపుణుడు డాక్టర్ కె. కేశవులు ఆసియా ఖండం నుండి మొట్ట మొదటి ISTA అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అదేవిధంగా, అమెరికా నుండి వైస్ ప్రసిడెంట్‌తో పాటు మరో 9 మంది వివిధ దేశాలనుండి మెంబర్లుగా ఉండి, 2022 నుండి 2025 వరకు ప్రపంచ వ్యాప్తంగా విత్తన ప్రమాణాలు, విత్తన నాణ్యతా & విత్తన రంగ అభివృద్ధికి సేవలు అందించనున్నారు.







"ఆసియా ఖండంలో తొలిసారిగా ISTA ప్రసిడెంట్ గా తెలంగాణ ప్రాంతం నుంచి డా. కె.కేశవులు ఎంపికవటం, ఒక తెలంగాణ రాష్ట్రానికే కాకుండా యావత్ భారతావనికి కూడా విత్తన రంగంలో అంతర్జాతీయంగా మంచి కీర్తి లభించింది. రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తీర్చిదిద్దాలనే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చిరకాల స్వప్నం ప్రకారం, విత్తన నాణ్యతా ప్రమాణాలను మెరుగు పరచుకొని, తెలంగాణ రాష్ట్రం నుంచి మరిన్ని విత్తన ఎగుమతులు పెంచటానికి, ముఖ్యంగా మన రాష్ట్ర రైతాంగానికి అత్యున్నత ప్రమాణాలు కలిగిన నాణ్యమైన విత్తనాలను అందించి, అధిక దిగుబడులను సాధించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది"

**– శ్రీ. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,**

వ్యవసాయ మరియు సహకార శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం




**ప్రపంచ విత్తన భాండాగారంగా “తెలంగాణ రాష్ట్రం”**

**వ్యవసాయ శాఖ**

**తెలంగాణ ప్రభుత్వం**